విశాలాంధ్ర కృష్ణా జిల్లా

చంద్రబాబుపై కేసు దుర్మార్గం : గోపు

విశాలాంధ్ర-మచిలీపట్నం : 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబుపై హత్యాయత్నం కేసు పెట్టడం జగన్‌రెడ్డి దుర్మార్గ రాజకీయాలకు పరాకాష్ట అని గోపు సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. గురువారంకానూరులోని తన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయ జీవితంలో ఏనాడూ దాడులకు పాల్పడాలేదాన్నారు. చంద్రబాబు తలచుకుంటే జగన్ పాదయాత్ర జరిగేదే కాదన్నారు. ఆయనపై దాడి చేసి అయనపైన హతయత్నం కేసు పెట్టడం ఈ ప్రభుత్వ అసహనానకి నిదర్శనమన్నారు. చంద్రబాబు భద్రతపై కూడా అనుమానాలున్నాయన్నారు. చంద్రబాబు కి ఎమన్నా జరిగితే రాష్ట్రం అగ్ని గుండం అవుతుందాన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను జగన్ తట్టుకోలేకపోతున్నారాని అందుకే ఇలా అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఇక నుండి అయిన ఇలాంటి పిరికిపింద చర్యలు మానుకోవాలన్నారు.

జడ్పీ పాఠశాలను తనిఖీ చేసిన దివాకర్

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ దివాకర్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా గురువారం విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పేరెంట్స్ తో సమావేశమై తమ పిల్లలకు విద్యతో పాటు శుభ్రత ఆరోగ్య విషయాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై తగు సూచనలు చేశారు. అలాగే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించే విధానమును అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యాబోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. కిషోర్, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిపై పేరెంట్స్‌తో ముఖాముఖి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రభుత్వ పాఠశాలల్లో గత వారంలో నిర్వహించిన పరీక్షలలో పిల్లలకు వచ్చిన మార్కులపై, గ్రేడులపై విద్యార్థుల ప్రగతి నివేదికను గురించి పిల్లల తల్లులతో గురువారం మొవ్వ మండలంలోని హైస్కూల్స్, యూపీ పాఠశాలలు, ఎలిమెంటరీ పాఠశాలలో సమావేశాలు నిర్వహించారు దీనిలో భాగంగానే పెదసనగల్లు ముత్రాసుపాలెం ఎంపీ ఎలమెంటరీ పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం కే కరుణశ్రీ అధ్యక్షతన పేరెంట్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువులో వెనకబడిన పిల్లలపై తల్లుల సైతం దృష్టి సారించాలని సూచించారు. ప్రతిరోజు పిల్లలను యూనిఫారం తోనే పరిశుభ్రతతో పాఠశాలకు పంపాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లంకపల్లి శ్రీనివాసరావు, సైకం ప్రకాశరావు, పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ కామెడీ నాగరాణి తదితరులు పాల్గొన్నారు

కల్లుగీత కార్మికునికి నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి లో గత నెల 9న తాడిచెట్టు పై నుండి పడి తీవ్రంగా గాయపడి కోల్పోలేకపోతున్న కల్లు గీత కార్మికుడు బోలెం సుబ్బారావుకి నష్టపరిహారాన్ని ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని కృష్ణాజిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు వాకా రామచంద్రరావు వినతిపత్రం అందజేశారు. ఆయన బాధిత కుటుంబ సభ్యులతో కలిసి గురువారం మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో ఆర్.ఐ .ఈడే విజయలక్ష్మి కి మెమోరాండం ఇచ్చారు. కూచిపూడి భీమ నది డ్రైన్ గట్టుమీద గల తాడిచెట్టు నుంచి కల్లుగీస్తూ జారి కింద పడిపోయి ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ప్రస్తుతం కోలుకోలేని పరిస్థితుల్లోన ఉన్నఅతను కల్లుగీత పనికి పనికిరాడని ఈ స్థితిలో అతనికి నష్టపరాలను అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరాడు.

నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వకళాశాలల విద్యార్థులకు సైతం నులిపురుగుల నివారణ టాబ్లెట్లు(అల్బెండెజోల్ 400ఎం.జి) గురువారం మధ్యాహ్నం భోజనానంతరం వేశారు. వైద్య అధికారులు డాక్టర్ ఎం వేద రాజ్, డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి విద్యార్థులకు ఈ బిళ్ళలు వేశారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి

విశాలాంధ్ర -పమిడిముక్కల: చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ గా వుండాలని ముసలినాయుకుని పాలెం యంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫికోల్ అన్నారు.గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వైద్య సిబ్బంది సహాయంతో నులిపురుగులు బిళ్ళలు (అల్బెండోజల్) వేశారని ఆయన తెలిపారు.అనంతరం తల్లిదండ్రులు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, పాఠశాల పర్యవేక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'నాభూమి-నా దేశం'తో శిలాఫలకాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలో 'నాభూమినా దేశం' కార్యక్రమాలు వేములమడ,గూడపాడు, భట్ల పెనుమర్రు,అయ్యంకి పంచాయతీలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీలలో ఏర్పాటుచేసిన నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం శిలాఫలకాలు ఆవిష్కరించి పంచ ప్రాణ ప్రతిజ్ఞలను నిర్వహించారు. దీనిలో భాగంగానే వేములమడ గ్రామంలో సర్పంచ్ వేములమడ సీతారామయ్య అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న మోది గద్దె దిగాలి

విశాలాంధ్ర-విజయవాడ: మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న మోదీ గద్దె దిగాలని ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.సాంబశివరావు అన్నారు. గురువారం కృష్ణా జిల్లా ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం లింగం ఫిలిప్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ తక్షణం గద్దె దిగాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని మతోన్మాదాన్ని పెంచిపోషిస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దిదించాలని అన్నారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయకూడదని, అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐపిఎఫ్ ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఏఐటీయూసీ నాయకులు టి తాతయ్య మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమస్యలను పరిష్కారం కోసం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల మహాసభలను త్వరలో నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో మచిలీపట్నం ఉపాధ్యక్షులు ఓఎల్ రావు, గుడివాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి. ప్రకాష్, రాష్ట్ర సేతి వృత్తులు సంఘం నాయకులు మున్నంగి నరసింహారావు, తాడిగడప బిఆర్ అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జోజి బాబు రవి నియోజవర్గ ఏఐటీయూసి కన్వీనర్ వి. బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఎడారులుగా జగనన్న కాలనీలు

విశాలాంధ్ర-కూచిపూడి : వేసవికాలంలో రహదా రులపై దృష్టి సారించి మెరకచేసినట్లయితే జగనన్న కాలనీలలో రహదారులు నడవడానికి వీలుకాని స్థితిలో ఉండేవి కాదని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా ఆరోపించారు. మొవ్వ మండలంలోని పెదపూడి గ్రామంలో గల జగనన్న కాలనీని గురువారం తమ పార్టీ కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పామర్రు కైలే అనిల్‌కుమార్ చెరువులలోపే టిప్పర్లకొద్ది మట్టిని అమ్ము కుని జేబులు నింపుకోవడానికి ఉన్న శ్రద్ధ రహదారులపై లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు లింగంపల్లి రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాసు, నాయకులు తాతా నారాయణరావు, తాతా సత్యనారాయణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

డెల్టా ఆధునీకరణ పనులలో అవినీతి : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అకాల వర్షాలకు పంటలు నూరడం సాధారణమైన ప్రక్రియే అని గత ప్రభుత్వంలో గుండేరు డ్రైన్‌పై మట్టి అమ్ముకున్న కారణంగానే గుండేరు డ్రైన్‌కి గండి పడిందని డెల్టా ఆధునీకరణ పనులలో అన్నీ అవకతవకలే జరిగాయని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌పై మండిపడ్డారు. గురువారం ఎమ్మెల్యే సింహాద్రి తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల్లో పంటలు మునగడంతో ప్రస్తుత ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదని ఈ ప్రభుత్వం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని మండల బుద్ధప్రసాద్ మాట్లాడుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, ఎం.పి.టి.సి తోట గణేష్, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృద్వీరాజ్ పాల్గొన్నారు.

సైనికుల సమస్యల పరిష్కారానికి రాజకీయ వేదిక

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దులో కాపాలా ఉండి రక్షించామని అనంతరం ఉద్యోగవి రమణ అనంతరం తమను అసలు పట్టించుకొవడం లేదని కనీసం తమ సమస్యలు వినటానికి కుడా మన రాజకీయ పార్టీలు ఉన్నాయని దాంతో తమకు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఒక రాజకీయ వేదిక ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మాజీ సైనిక ఉద్యోగులు,హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఉడిముడి రాజు,కుచ్చలపాటి కుమార్ తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్రంలోని మాజీ సైనిక సంఘాల నాయకులు, కేంద్ర సాయుధ దళాల విశ్రాంతి ఉద్యోగులు,రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు, ప్రముఖులు-యువత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశం ఏకైక అజెండా వివిధ రాజకీయ పార్టీల నుండి తగిన గుర్తింపు లేకుండా చూస్తున్నారని అందుకు కారణం చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వలన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ నారాయణమూర్తి ,ఇతర జిల్లా నుండి మాజీ సైనికులు, రాజకీయ పార్టీల సభ్యులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలపై శిక్షణ

విశాలాంధ్ర-పెదపారుపూడి : పంట కోత ప్రయోగాలపై వ్యవసాయ గ్రామ సహాయకులకు గ్రామ రెవెన్యూ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం పెదపారుపూడి రైతు భరోసా కేంద్రంలో గురువారం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఆంజనేయరావు గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ శిక్షణకు గుడివాడ వ్యవసాయ సహాయ సంచాలకులు నిమ్మగడ్డ రమాదేవి ఏ ఎస్ ఓ రత్నారావులు పాల్గొన్నారు. రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ మైనార్టీ అధ్యక్షుడిగా షేక్ సర్కార్

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు షేక్ సర్కార్, పట్టణ మైనార్టీ విభాగపు అధ్యక్షుడిగా షేక్ జానీషరీఫ్‌లైనట్లు మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన సర్కార్, జానీషరీఫ్‌లు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని శక్తి వంచన లేకుండా పనిచేసి, టిడిపిని అధికారంలోకి రావడం కోసం కృషి చేస్తామన్నారు.

షేక్ సర్కార్, జానీ షరీఫ్ (ఫైల్)

జిల్లాలో ఓటర్ల సర్వే 58 శాతం పూర్తి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 ను ఎలాంటి పెండింగ్ లేకుండా ఇంటింటి సర్వేని వేగవంతం చేస్తున్నామని కృష్ణా జిల్లాలో ఇప్పటికే 58 శాతం పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. గురువారం అమరావతి నుంచి వీడియో కాన్ఫిరెన్సు ద్వారా.. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఎక్స్ అఫిషియో కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా. 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కృష్ణాజిల్లా కలెక్టరేట్ లోని ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీఈవో ముఖేష్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి వివరంగా తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ నారాయణరెడ్డి, మచిలీపట్నం డివిజన్ ఆర్డిఓ ఐ.కిషోర్, గుడివాడ ఆర్డిఓ పద్మావతి,ముడా వైస్ ఛాన్స లర్ రాజ్యలక్ష్మి, మచిలీపట్నం తహసిల్దార్ శ్రీ విద్య, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, ఎలక్షన్ సెల్ల్ సంబందిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

పిల్లల ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే నులిపురుగుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవమును పురస్కరించుకొని చిలకలపూడి పాండురంగ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు వివిధ ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని, వాటిలో ప్రధానంగా రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడుతుందని, ఫలితంగా నీరసంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదల లోపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జీ. గీతాబాయి, జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెర సుల్తానా, ఉప విద్యాశాఖ అధికారి సుబ్బారావు, 9వ డివిజన్ కార్పొరేటర్ రాసంశెట్టి వాణిశ్రీ, ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు అనుకులించే పార్టీలకే మద్ధతు

విశాలాంధ్ర-గుడివాడ : వర్గీకరణకు మద్దతు ఇచ్చే పార్టీలకు మంద కృష్ణమాదిగ నాయకత్వంలోని రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ పూర్తి మద్దతును ఇస్తుందని, గత ఎన్నికల్లో జగన్‌మోహరెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని అలాంటి వారికి బుద్ధి చేపేందుకు మాదిగలు సిద్ధంగా ఉన్నారని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపాగు సురేష్ అన్నారు. గురువారం స్థానిక రైలేపేటలోని వేల్పూల నాగబాబు అధ్వర్యంలో మాదిగ రిజ్వరేషన్ పోరాట సమితి గుడివాడ నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌మాదిగ మాట్లాడుతూ 29సం॥లుగా ఎస్సీ వర్గీకరణకోసం పోరాటం చేస్తున్న కృష్ణమాదిగ అధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం వల్లే నేడు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అములు అవుతున్నట్లు వాటిలో వితంతువుల పెన్షను, నేడు అములు అవుతున్న ఆరోగ్యశ్రీ, తదితర పథకాలు అములు అవుతునయన్నారు. 2019 ఎన్నికల్లో జగన్‌మోహనరెడ్డి మాదిగలకు న్యాయం చేస్తాని చెప్పి మోసం చేసారన్నారు. బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆర్టికల్ 341ని సవరించి, ఎబిసిడి వర్గీకరణ బిల్లును అమోదించాలన్నారు. మాదిగల ఉపాధికోసం, ఉద్యోగ అవకాశాలు, వర్గీకరణ అములు, మాదిగల సంక్షేమం కోసం కృష్ణమాదిగ అధ్వర్యంలో ఈ నెలలో హైదరబాద్‌లో విశ్వరూప మహసభను లక్షాల మందితో నిర్వహిస్తుందన్నారు. ఈ సభకు మాదిగ, ఉపకులాలు ఈ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి కోట దానియేలు, ఇంటూరి గంజేంద్ర, కలపాల వికాష్, కోదమల గంగాధర్, పసలాది శేఖర్, అత్తాటి సాల్మన్, జేమ్స్, వేల్పూల కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ లిస్టులు రూపొందించాలి : రావి

విశాలాంధ్ర-గుడివాడ : అవకతవకలు లేకుండా పారదర్శకంగా ఓటర్ల లిస్టులు రూపొందించాలని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇన్చార్జ్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక 125వ బూత్‌లో నిర్వహిస్తున్న ఓటర్ల సర్వేను టిడిపి నేతలతో కలిసి రావి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల సంఘ నిబంధనల ప్రకారంగానే సర్వే నిర్వహించాలని సూచించారు. ఓటర్ల సర్వేను నిర్వహించాలంటూ అనేక ఏళ్లుగా చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా ఎన్నికల సంఘం ప్రక్రియ చేపట్టడం హర్షనీయమన్నారు. ప్రధానంగా ఓటర్ల సర్వేలో వాలంటీర్లు భాగస్వామ్యం కాకుండా ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవడాన్ని తాము పూర్తిగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల సర్వేలో సర్వర్ సమస్యలపై కలెక్టర్ దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు ముల్లపూడి రమేష్, పోలాసి ఉమా, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

'నా భూమి నాదేశం'

విశాలాంధ్ర-గుడివాడ : మన అమర జవాన్లను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పౌరులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి భాద్యయని ఎంపిపి గద్దే పుష్పరాణి, ఎంపిడివో వెంకటరమణలు అన్నారు. గురువారం రూరల్ మండలంలోని వలివర్తిపాడులో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేరీ మాటీ. మేరీ దేశ్ (నా భూమి. నా దేశం) పేరిట నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యసాయ అధికారి బి.అనంతలక్ష్మి, వైయస్‌ఆర్‌సీపీ మండల అధ్యక్షులు మట్టా జాన్‌విక్టర్, మాజీ సర్పంచ్ శాయని నాగబాబు, ఉపసర్పంచ్ రవి, బ్యాంక్ అధ్యక్షుడు చింత శ్రీను, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలపాల కిరణ్‌కుమార్, వైసీపి నాయకలు గద్దె రాము, పంచాయతీ కార్యదర్శి అనుల, జి.రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

మండలాల అభివృద్ధికి సమిష్టిగా కృషి : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలం లో గ్రామాల అభివృద్ధికి అందరి సహకారం అవసరమని ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఐనపూరు యంపిటిసి సభ్యుడు వీర్ల ఆదిశేషు మాట్లాడుతూ ఒకటవ నెంబరు కాలువ ద్వారా సకాలంలో నాలుగు వేల ఎకరాల కు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదు చేశారు.పమిడిముక్కల యంపిటిసి సభ్యులు జి.వంశి మాట్లాడుతూ రక్షిత మంచినీరు ట్యాంక్ కు మోటరు ఏర్పాటు చేయుటకు పంచాయతీ జాప్యం చేస్తోందని, మంటాడ లో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని సర్పంచ్ నందమూడి వీరమ్మ ఫిర్యాదు చేశారు. యంఇఓ-2 శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో జెవికె కిట్లు పంపిణీ చేశారని టెక్స్ట్ బుక్స్ గురించి మధ్యాహ్నన్న భోజనం గురించి వివరించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖ పరిస్థితి వివరించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కైలే గ్రామాల్లో సమస్యలు సత్వర పరిష్కారించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో యంపిపి కాసాని వేద సుప్రజ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ, ఎంపీడీఓ విఠల్‌పాల్ తహశీల్దార్ డి. భాగ్యలక్ష్మి సర్పంచ్‌లు పాల్గొన్నారు.

యర్రన్న సంస్మరణ సభ

విశాలాంధ్ర-విజయవాడ : యాదవ్ ఎంప్లయిస్ ప్రొఫేషనల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో చోడిమళ్ళ యర్రన్న యాధవ్‌కు నివాళులు అర్పించారు. గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో గురువారం జరిగిన ఆయన చిత్ర పటానికి పూల మాలలు లేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. సెక్రటేరియట్ నుండి ఆయన సహోద్యోగులు హజరయ్యారు.యర్రాకుల కృష్ణారావు, ఈసందర్భంగా రిజర్వేషన్ల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు మాట్లాడుతూ సెక్రటేరియట్ కి వెళ్ళే క్రమంలో ఆయన వద్దకు వెళ్ళితే వారికి సహయం చేశావారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లయిస్ & ప్రొఫేషనల్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బత్తుల అప్పారావు, డియస్పి వేలూరి గణేష్ బాబు, గెజిటెడ్ ఆఫిసర్స్ ఛైర్మన్ కె.వి.కృష్ణయ్య, సత్యన్నారయణ, యర్రాకుల తులసి రామ్, పట్టిబోయిన మాలకోండయ్య,అంబటి నాగయ్య, వుగ్గం సాంబశివరావు, అంగిరేకుల వరప్రసాద్ బీసీ స్టేట్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

కనుమూరులో 'నా భూమి బినా దేశం'

విశాలాంధ్ర-గంపలగూడెం : నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా గురువారం గంపలగూడెం మండలంలోని కనుమూరు, అనుముల్లంక, అమ్మిరెడ్డిగూడెం, ఆర్లపాడు, గాదెవారిగూడెం గ్రామాల్లో స్వాతంత్ర సమరంలో పాల్గొన్న అమరవీరుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. కనుమూరు గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల .పిచ్చి రెడ్డి, గ్రామ సర్పంచ్ మంద. మారేశ్వరి ఆధ్వర్యంలో శిలాఫలకం ఆవిష్కరణ, ఆజాది కా అమృత మహోత్సవ ప్రతిజ్ఞ, మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చెరుకు. నరసారెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు చెరుకు. భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వజ్రాల .శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ అట్లూరి. వెంకటకృష్ణారెడ్డి, ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

మా యొక్క కేర్ అండ్ షేర్ చారిటబుల్ ట్రస్టు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ది.5-8-2023న బుద్ధవరం నుండి గన్నవరం మధ్యదారిలో పోయినవి. డాక్యుమెంట్ నెంబర్లు: 1) 1983/2005 సర్వే నెం.206/2, ఎ॥94 సెంట్లు, తేది:16-4-2005, 2) 3644/2005 సర్వే నెం.210/2, ఎ॥0.74 సెంట్లు, సర్వే నెం.206/1, ఎ॥ 51 1/2 సెంట్లు, తేది:7-7-2005, 3) 4556/2007 సర్వే నెం.207/1,2,3,4 ఎ॥ 7.55 సెంట్లు తేది:7-7-2007 ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది తెలుపబడిన మొబైల్ నెంబర్‌కి తెలియజేయ ప్రార్ధన. కేర్ అండ్ షేర్ చారిటబుల్ ట్రస్టు, ఛైర్‌మెన్ అయిన నోయల్ హార్బర్ గార్కి అందజేయవలసినది మరియు పై డాక్యుమెంట్స్ పై ఎటువంటి లావాదేవీలు జరిగినచో చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

ఇట్లు
కేర్ అండ్ షేర్ చారిటబుల్ ట్రస్ట్
ఛైర్మన్, నోయల్ హార్బర్
సెల్: 7660997788

ప్రకటన

మా క్లయింట్లు అయిన **1) చింతపట్ల రాజేశ్వరరావు, తండ్రి: చింతపట్ల పాపానాయుడు,** డోరు నెం.72-5-9, తోటవారి వీధి, పటమట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, **2) జలగం సూర్య ప్రకాశ్, తండ్రి: యర్రయ్య,** డోరు నెం.70-2-2, కిసాన్ మార్గము, తోటవారి వీధి, పటమట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, **3) వై.వి.ఆర్. పురుషోత్తమ రావు, తండ్రి: లక్ష్మయ్య,** ఫ్లాటు నెం.201, తోటవారి వీధి, పటమట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, **4) దశమనేని శ్యాంకుమార్, తండ్రి: చెంచయ్య,** డోరు నెం.10-106, మైహోం విహంగా అపార్టుమెంటు, గచ్చిబౌలి, ఆర్.ఆర్. జిల్లా, తెలంగాణా రాష్ట్రం.

మా క్లయింట్లు సదరు **1) పామర్తి (లేటు) తిరుపతిరావు** గారి భార్య **పామర్తి వెంకటరత్నం, 2) పామర్తి శివ నాగేంద్రరావు, 3) పామర్తి వెంకట రాజారావు, 4) పామర్తి (లేటు) శ్రీనివాసరావు** గారి భార్య **పామర్తి రజని, 5) మాదు శివశంకరరావు** గారి భార్య **దుర్గా రాజేశ్వరి, 6) వుయ్యూరు బాలాజి** గారి భార్య **పామర్తి నాగ కుమారి** అనువార్లు దగ్గర రీ.సర్వే నెం.136-2రులో గల య0.94 1/2 సెంట్లు భూమిలో య0.79 1/2సెంట్లు గల భూమిని **ది.29-07-2023**న ఎగ్రిమెంటు చేసికొనియున్నారు. ఈ ఆస్తికి సంబంధించి ఎటువంటి ఆక్షేపణలు మరియు కోర్టు ఎటాచ్‌మెంట్లు, తాకట్టు, వున్నయెడల ఈ రోజు నుండి 10రోజులలో మీ అభ్యంతరములను మాకు తెలియపరచగలరు. గడువు తేదీ తరువాత వచ్చే ఆక్షేపణలకు మా క్లయింట్లకు ఎటువంటి సంబంధము వుండదు. మా క్లయింట్లు **ది.28-08-2023**న రిజిస్ట్రేషను చేయించుకొనుటకు సిద్ధముగా యున్నారు. 10రోజుల తరువాత వచ్చే ఆక్షేపణలకు, మా క్లయింట్లకు ఎటువంటి సంబంధము వుండదని ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, గన్నవరం మండలం, సూరంపల్లి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన సూరంపల్లి గ్రామ ఆర్.ఎస్. నెం.136-2రు దాఖలా య0.94 1/2ట్లలో భూమిలో య.0.79 1/2ట్లు స్థిరాస్తి భూమికి హద్దులు: **తూర్పు :** అంగిరేకుల రంగారావు, సాంబశివరావు గార్ల భూమి **దక్షిణం :** మా తాలూకు మిగులు కొంత వరకు తోట సాంబయ్య గారు యితరులకు విక్రయించిన భూమి **పడమర :** పామర్తి (లేటు) దశరథ రామయ్య గారి కుమారుడు **పామర్తి తిరుపతిరావు** వగైరాలు మీకు విక్రయ ఖరారు పరచిన భూమి. ఈ నాలుగు హద్దుల మధ్య య0.79 1/2ట్లు స్థిరాస్తి శేరీ మెరక భూమి.

T.V. RAMANA RAO, ADVOCATE
VIJAYAWADA
PH: 9248559999

ప్రకటన

మా క్లయింట్లు అయిన **1) చింతపట్ల రాజేశ్వరరావు, తండ్రి: చింతపట్ల పాపానాయుడు,** డోరు నెం.72-5-9, తోటవారి వీధి, పటమట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, **2) జలగం సూర్య ప్రకాశ్, తండ్రి: యర్రయ్య,** డోరు నెం.70-2-2, కిసాన్ మార్గము, తోటవారి వీధి, పటమట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, **3) వై.వి.ఆర్. పురుషోత్తమ రావు, తండ్రి: లక్ష్మయ్య,** ఫ్లాటు నెం.201, తోటవారి వీధి, పటమట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, **4) దశమనేని శ్యాంకుమార్, తండ్రి: చెంచయ్య,** డోరు నెం.10-106, మైహోం విహంగా అపార్టుమెంటు, గచ్చిబౌలి, ఆర్.ఆర్. జిల్లా, తెలంగాణా రాష్ట్రం.

మా క్లయింట్లు సదరు **1) పామర్తి (లేటు) తిరుపతిరావు** గారి భార్య **పామర్తి వెంకటరత్నం, 2) పామర్తి శివ నాగేంద్రరావు, 3) పామర్తి వెంకట రాజారావు, 4) పామర్తి (లేటు) శ్రీనివాసరావు** గారి భార్య **పామర్తి రజని, 5) మాదు శివశంకరరావు** గారి భార్య **దుర్గా రాజేశ్వరి, 6) వుయ్యూరు బాలాజి** గారి భార్య **పామర్తి నాగ కుమారి** అనువార్లు దగ్గర రీ.సర్వే నెం.136-2రులో గల య0.94 1/2 సెంట్లు భూమిలో య0.79 1/2సెంట్లు గల భూమిని **ది.29-07-2023**న ఎగ్రిమెంటు చేసికొనియున్నారు. ఈ ఆస్తికి సంబంధించి ఎటువంటి ఆక్షేపణలు మరియు కోర్టు ఎటాచ్‌మెంట్లు, తాకట్టు, వున్నయెడల ఈ రోజు నుండి 10రోజులలో మీ అభ్యంతరములను మాకు తెలియపరచగలరు. గడువు తేదీ తరువాత వచ్చే ఆక్షేపణలకు మా క్లయింట్లకు ఎటువంటి సంబంధము వుండదు. మా క్లయింట్లు **ది.28-08-2023**న రిజిస్ట్రేషను చేయించుకొనుటకు సిద్ధముగా యున్నారు. 10రోజుల తరువాత వచ్చే ఆక్షేపణలకు, మా క్లయింట్లకు ఎటువంటి సంబంధము వుండదని ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, గన్నవరం మండలం, సూరంపల్లి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన సూరంపల్లి గ్రామ ఆర్.ఎస్. నెం.136-2రు దాఖలా య0.94 1/2ట్లలో భూమిలో య.0.79 1/2ట్లు స్థిరాస్తి భూమికి హద్దులు: **తూర్పు :** అంగిరేకుల రంగారావు, సాంబశివరావు గార్ల భూమి **దక్షిణం :** మా తాలూకు మిగులు కొంత వరకు తోట సాంబయ్య గారు యితరులకు విక్రయించిన భూమి **పడమర :** పామర్తి (లేటు) దశరథ రామయ్య గారి కుమారుడు **పామర్తి తిరుపతిరావు** వగైరాలు మీకు విక్రయ ఖరారు పరచిన భూమి. ఈ నాలుగు హద్దుల మధ్య య0.79 1/2ట్లు స్థిరాస్తి శేరీ మెరక భూమి.

T.V. RAMANA RAO, ADVOCATE
VIJAYAWADA
PH: 9248559999

ప్రకటన

బ్యాంక్ ఆఫ్ ఇండియా, వుయ్యూరు బ్రాంచి వారి సూచనల ప్రకారం ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయడమేమనగా దిగువ షెడ్యూలు ఆస్తిని శ్రీమతి రాబియాబి గారు ఉయ్యూరు స॥రి॥ఆఫీసులో రిజిస్టరు కాబడిన **క్రయ దస్తావేజు నెం : 2850/1960** ద్వారా యాజమాన్య హక్కులు పొంది ఆమె ఎటువంటి లిఖిత పూర్వక ఏర్పాట్లు చేయక స్వర్గస్థులైన దరిమిలా ఆమె ఆస్తి ఆమె కుమారులైన **అబ్దుల్ హాఫీజ్** మరియు **అబ్దుల్ అలీమ్** గార్లకు సంక్రమించగా వారు 1970లో సదరు ఆస్తులను మూజువాణీగా పంపకములు చేసుకొని ఎవరి ఆస్తి వారు అనుభవిస్తున్నంతలో అబ్దుల్ అలీమ్ తన వాటాకు రాబడిన దిగువ షెడ్యూలు ఆస్తి తన సోదరుడైన అబ్దుల్ హాఫీజ్ గారికి రిజిస్టర్డ్ దఖలు **దస్తావేజు నెం : 5509/2007** ద్వారా ఉయ్యూరు స॥రి॥ ఆఫీసులో రిజిస్టరు చేయించి యిచ్చినారు. సదరు అబ్దుల్ హాఫీజ్ గారు తన ఆస్తుల సంబంధించి ఎటువంటి ఏర్పాట్లు చేయక **ది.04-09-2012**న మరణించినందున సదరాస్తి వారి వారసులైన **1. నైమాబేగం, 2. అబ్దుల్ గఫూర్ 3. సీమాబేగం** గార్లకు సంక్రమించగా, వారిలో **1. నైమాబేగం. 2. అబ్దుల్ గఫూర్** గార్లు తమ 2/3 వంతు అనిర్దుష్ట హక్కును/వాటాను ఖుద్దూస్ ఖాన్ గారి భార్య సీమాబేగం గారికి **ది.11-08-2014**న దఖలు పరచి దానిని ఉయ్యూరు స॥రి॥ ఆఫీసులో **ద.నెం :4317/2014** రిజిస్టరు చేయించి యిచ్చినారు. సదరు దఖలు గ్రహీత ఆస్తిని, దఖలు ఒప్పుకొని దానిని పై బ్యాంక్ వారికి ఈ క్విటబుల్ తనఖాగా యుంచి తగిన ఋణ మరియు పరపతి సౌకర్యములు పొందబోవుచున్నారు. కావున ఎవరికైననూ ఈ ఆస్తి సంక్రమణ సంబంధించి ఎటువంటి చెల్లదగిన చట్టపరమైన ఆక్షేపణ, అభ్యంతరములున్ననూ వాటిని దిగువ చిరునామాకు రిజిస్టరు పోస్టు తిరుగు రశీదుతో 7 రోజులలో పంపుకోవలయును గడువు దాటి వచ్చిన అభ్యంతరములు పై బ్యాంకు వారు పొందబోయే తనఖా హక్కులు భంగపరచజాలవు.

షెడ్యూలు : ఉయ్యూరు నగర పంచాయితీ, రీసర్వేనెం : 638/2, డోర్ నెం : 11-19ఎలో 2/3 వంతు **తూర్పు:** మహమ్మద్ జక్రియ స్థలం, **దక్షిణం :** పంచాయితీ బజారు **పడమర :** అబ్దుల్ గని స్థలం **ఉత్తరం :** మాదా కోటమ్మ స్థలం, యీ హద్దుల మధ్య చ॥గ॥ 55.00 మాత్రం

విజయవాడ
11-08-23

పి.ఉమాశంకర్, న్యాయవాది
ఎస్.ఎస్.పురం, విజయవాడ -11
సెల్ : 9490838982

పాత ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): పాత ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రజలు తాగేందుకు మంచినీరు, కూర్చునేందుకు వసతి గదులు ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు కోరారు. అఖిల భారత యువజన సమాఖ్య విజయవాడ నగర సమితి అధ్వర్యంలో పాత ప్రభుత్వ హాస్పటల్ మౌలిక సదుపాయాలు కల్పించాలని గురువారం హాస్పిటల్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ పాత గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పుల కోసం, ఇతర వైద్య అవసరాల కోసం వచ్చినటువంటి పేషెంట్లుకు, తాలూకా అటెండర్లు బంధువులకు, ప్రజలు కనీస సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్పటల్లో తాగేందుకు నీరు కూడా కరువైందని, నిలుచునే నిలువ నీడ కూడా లేదని, ప్రజలు వేచి ఉండేందుకు అనువుగా ఒక షెడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. 2018లో వసతి కల్పన కోసం అప్పటి ప్రభుత్వ పెద్దలు శంకుస్థాపనలు చేశారని అప్పటినుండి ఎక్కడ పని అక్కడే ఉందని ఎన్నికల సమయంలో ప్రజల ఓట్ల కోసం మాత్రమే అధికార ప్రతిపక్ష పార్టీలకు ప్రజల ఆరోగ్యం మౌలిక సదుపాయాల గురించి గుర్తుకు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తాగేందుకు కూడా మంచినీళ్లు లేవని ప్రజలు బాధపడుతున్న అధికారులు స్పందించకపోవడం సరికాదన్నారు. తక్షణమే పాత ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య నగర సహాయ కార్యదర్శి లంకె సాయి, గుంజా క్రాంతి, సిహెచ్ శ్రీధర్, ఉపాధ్యక్షులు శ్రీరాం రవికుమార్, సింగంశెట్టి మోహన్, ప్రసాద్, ఎన్ వెంకటేశ్వరరావు, రామకృష్ణ, గాడి అజయ్, ఆర్ రాంబాబు, కుమార్, ఈపు దుర్గాప్రసాద్, ప్రవీణ్, ఓంకార్, అప్పారావు, ఎమ్ మనోజ్, బందెల అశోక్ కుమార్, నజీర్, డి రమణయ్య, పి రాజు, ఎం నరేంద్ర, నాగబాబు, ఈ శివ, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి పటిష్ట బందోబస్తు : సీపీ కాంతి రాణా

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): స్వాతంత్ర్య దినోత్సవానికి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా పరిశీలించారు. గురువారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను గురించి ఉన్నతాధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలలో పాల్గొనడానికి ప్రముఖులు, ప్రజలు, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంకు వస్తారని, స్టేడియం పరిసర ప్రాంతాలు కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. స్టేడియం పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులుకు తగు సూచనలు సలహాలను అందించారు.

కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు కనకారావుకు పితృవియోగం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): సీపీఐ 9వ డివిజన్ పటమట లంక ఏరియా యువజన సమాఖ్య, ప్రజానాట్యమండలి కళాకారుడు, పార్టీ సభ్యుడు పోనమల కనకారావుకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి పోనమల సుబ్బారావు (79) అనారోగ్యంతో మృతి చెందారు. వామపక్షాల సానుభూతిపరుడిగా ఉన్నారు. ఇంటి వద్ద ఉన్న వారి మృతదేహానికి కమ్యూనిస్టు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళు లు అర్పించినవారిలో సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, కార్యదర్శి వర్గ సభ్యులు తాడిపైడయ్య, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణ, దోనేపూడి సూరిబాబు, మహిళా సమాఖ్య నాయకురాలు లంక నాగమణి, 9వ డివిజన్ కార్యదర్శి లంక ప్రసాద్, తిప్పబత్తుల వెంకటేశ్వరరావు, అన్నేం జగన్నాథం, నడకుదుటి విజయలక్ష్మి, వల్లి సత్యవతి తదితరులు నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ముఠా కార్మికుల సమ్మె ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): విజయవాడ వన్ టౌన్ లోని వివిధ వ్యాపార వస్తువుల ఎగుమతి, దిగుమతులు చేస్తున్న ముఠా కార్మికులు కులీరేట్లు పెంపుదల కోసం గురువారం 10వతేది నుండి నిరవధిక సమ్మె చేపట్టారు.సమ్మె ప్రారంభిస్తూ కార్మిక ప్రదర్శనలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు డివి కృష్ణ పాల్గొని మద్దతు తెలిపారు. ప్రదర్శన చిట్టూరి కాంప్లెక్స్ వద్ద ప్రారంభమై పలు వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా వీరిరువురు మాట్లాడుతూ ముఠా కార్మికుల కూలీల పెంపుదల కోసం చేస్తున్న సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. కార్మికులు, కార్మిక సంఘాలు ఇప్పటికే అనేకసార్లు కూలీ రేట్లు పెంచమని అడిగినా, యజమానులు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రతిరోజు పెరిగిపోతున్న ధరల నేపథ్యంలో ముఠా కార్మికుల జీవనం కష్టంగా మారిందన్నారు. ఒకవైపు ఆదాయం తగ్గి,మరోవైపు ఖర్చులు పెరుగుతున్న ఈ సందర్భంలో కూలీ రేట్లు పెంచటం న్యాయమన్నారు. గత కూలీ రేట్లు ఒప్పంద కాలం గడిచి మూడు నెలలు అయింది.అప్పటి నుండి కూలీ పెంచే విషయంలో యజమానులు ముందుకు రాలేదన్నారు. ఓర్పుగా కార్మిక సంఘాలు కూలీ పెంచటానికి చర్చలకు ఆహ్వానించాలని లేఖలు ద్వారా యజమానులను కోరారు. కార్మిక సంఘాలను కొన్ని వ్యాపార అసోసియేషన్ లు చర్చలకు పిలిచి న్యాయ పద్ధతిలో కూలీ పెంచే ప్రయత్నం చేయలేదు. దీంతో చర్చలు విఫలమయి, కార్మికులు అనివార్యంగా సమ్మె చేసే పరిస్థితి యజమానులు వైఖరి వల్లే తలెత్తిందన్నారు. ముందస్తుగా తెలియ జేసిన ప్రకారమేసమ్మె ప్రారంభమయిందన్నారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలతో చర్చల జరిపి సమస్య పరిష్కారం చేయాలని యజమానులను కోరారు. ఈ ప్రదర్శనలో ముఠా కార్మిక నాయకులు వియ్యపు నాగేశ్వరరావు, కొట్టు రమణారావు, ఎం.సీతారాములు, బ్రహ్మయ్య, నారాయణ, శ్రీరామమూర్తి, దాసు, ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

పొట్నూరి స్వరాజ్యం వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ పొట్నూరి స్వరాజ్యం ఆరవ వర్ధంతి కార్యక్రమం పంచదార్ల దుర్గాంబ అధ్యక్షతన పాతబస్తీ లెనిన్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు కొరగంజి దుర్గాంబ, పల్లా దుర్గాంబ పాల్గొని మాట్లాడుతూ పొట్నూరి స్వరాజ్యం మహిళా సమాఖ్య ఉద్యమ నిర్మాణంలో ముఖ్యులు అన్నారు. పాతబస్తీ కొండ ప్రాంతాల సమస్యల కోసం, అభివృద్ధి కోసం, నిరంతరం కృషిచేసి మహిళా సంఘాన్ని బలోపేతం చేసిన ఘనత ఉందన్నారు. ప్రస్తుత మహిళ నాయకులంతా స్వరాజ్యం తీర్చిదిద్దినవారేనన్నారు. కొండ ప్రాంతాలకు మెట్లు ఏర్పాటు చేయడంలో, కరెంటు సరఫరా చేయించడంలో, మంచినీటి పంపులను ఏర్పాటు చేయించడంలో, విశేష కృషి చేశారని కొనియాడారు. స్వరాజ్యం ఆశయాలకై మహిళ ఉద్యమం కట్టుబడి ఉంటుందని తెలుపుతూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి, నగర నాయకులు దుర్గాసి రమణమ్మ, చింతడ పార్వతి, డి పుష్పవతి,అండమాని నాగమణి, సావిత్రి, ఎస్ శివకుమారి, బంకా ఝాన్సీ లక్ష్మి, కల్యాణి, తాడి శివలీల, కే దుర్గ, కె జ్యోతి, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): రాష్ట్రాన్ని కాపాడండి.. దేశాన్ని రక్షించండి కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి నిర్వహిస్తున్న బస్సుయాత్ర ఆగస్టు 24వ తేదీ విజయవాడ విచ్చేస్తున్న సందర్భంగా స్కూటర్ ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. విద్యాధరపురం సుబ్బరాజుభవన్‌లో 38, 45 డివిజన్లో బ్రాంచ్ కమిటీ సమావేశం షేక్ షంషుద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని మోసం చేసిన వైఎస్ ఆర్ పి, బిజెపిలు రాష్ట్రాన్ని ప్రత్యేక హెూదా ఇవ్వకుండా మోసం చేశారని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అట్టకెక్కించారని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే బస్సు యాత్ర లో ప్రజలు, పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో నగర పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు పాల్గొన్నారు.

రేపల్లె నిందితులకు శిక్ష విధించడంపై హర్షం

విశాలాంధ్ర-వియవాడ: రేపల్లె రైల్వేస్టేషన్లో గత ఏడాది ఒక గర్భిణీపై అత్యాచారం సంచలనం కలిగించగా స్త్రీలకు రక్షణలేని దారుణ స్థితిని నెలకొందని, ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయగా కేసు కూడా 14 నెలల్లో విచారణ పూర్తయి తీర్పు ఇవ్వడంపై మహిళా సమాఖ్య హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని మాట్లాడుతూ పై కోర్టులలో అప్పీళ్ళు ఏళ్ళ తరబడి పట్టే పరిస్థితిని నివారించాలని, అప్పీల్‌కు నిందితులు వెళ్ళితే తక్షణం అప్పీలు కూడా విచారణ పూర్తయ్యే విధంగా ప్రభుత్వ యంత్రాంగం తగిన చొరవ తీసుకోవాలని మహిళా సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయని అన్నారు. రైల్వే స్టేషన్లో విశ్రాంతి తీసుకుంటున్న కుటుంబ సభ్యులపై దాడి చేసి అత్యాచారం చేసిన నిందితులు,యువకులు మద్యం, మత్తుమందుల ప్రభావానికి గురై తప్పుడు త్రోవ పట్టి యువత అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ నేరస్తులు గా తయారై జీవితాలు దుర్భరం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అన్ని వేళలా అందుబాటులో ఉండటం ఈ అనర్థాలకు ఒక ప్రధాన కారణం అనేది వివిధ రిపోర్టు లు పేర్కొంటున్నాయని, ఈ ఘటన అందుకు ఒక తార్కాణమని, మద్యనిషేధం చేస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసిందని అందుకు అనుగుణంగా చట్టం చేసిందని చట్టం ప్రకారం ఇప్పటికే 80శాతం షాపులు మూసి వేయాల్సి ఉండగా, కానీ చట్టాన్ని అమలు చేయటం లేదని, ఇంకా ఎంత మంది ఆడపిల్లలను ప్రభుత్వం మద్యం నియంత్రించకుండా బలితీసుకుంటుందని ప్రభుత్వానికి ఆదాయం వస్తే సరిపోతుందా, ఆడపిల్లల రక్షణ పట్టదా? అని ప్రశ్నించారు మద్యం ప్రభావానికి లోనైన యువత, మైనర్లు నేరస్తులుగా జైలు పాలవుతున్నారని, కాసులు ఉంటే చాలు. జనం ఎన్ని బాధలు పడినా మాకు పట్టదు అనుకుంటున్నారా? అలాంటి ప్రభుత్వం లేకుంటే ప్రజలకు, మహిళలకు మంచిదని జనం అనుకుంటూ ఉన్నారని, ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు రాష్ట్ర పాలక ప్రభుత్వాలు పూనుకోవాలని,మహిళలకు రక్షణ కల్పించాలని మద్యం మత్తుమందులను నియంత్రించాలని , నిషేధించాలని దుర్గాభవాని డిమాండ్ చేశారు.

ప్రగతి ఉపఎన్నికకు నామినేషన్లు

విశాలాంధ్ర-నందిగామ: జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోనినందిగామ మండలం తొర్రగుడుపాడు గ్రామ 8వ వార్డుకు గురువారం రిటర్నింగ్ ఎన్నికల అధికారి నాంచారయ్యకు మూడు చెట్లు నామినేషన్లు అందజేశారు. మోర్ల కల్పన రెండు సెట్లు, వంగల నాగమణి ఒక టీ నామినేషన్లు గ్రామ సచివాలయం అధికారికి ఇచ్చారు. 8వ వార్డ్ చెందిన వార్డ్ మెంబర్ అఖిలసీత కొద్ది నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. ఆ వార్డుకు ఎన్నికలు జరగనున్న నేపధ్యంలో సర్పంచ్ చెరుకూరు హైమారావు తెలుగుదేశం పార్టీకి చెందిన వారువార్డు మెంబర్‌కి నామినేషన్లు వేశారు,

కొత్తపేట 7వ వార్డుకు నామినేషన్

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలం లోని కొత్తపేట గ్రామపంచాయతీ 7వార్డుకి ఉప ఎన్నికకు సంబంధించి గురువారం ఒక నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల అధికారి ఈశ్వరి తెలిపారు. 7వార్డు నెంబర్ గా గతంలో ఎన్నికైన ముప్పాళ్ళఏసమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసినదే తిరిగి 7 వార్డు ఉప ఎన్నికకు ఎన్నికల అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో ఈ నెల 19 జరిగే ఉప ఎన్నికకు సంబంధించి కొత్తపేట 7 వా వార్డు మహిళా అభ్యర్థిగా ముప్పాళ్ళ గోపిక గురువారం నామినేషన్ దాఖలు చేసినట్లు ఏవో ఈశ్వరి తెలిపారు.

దాచవరం సర్పంచ్ ఉప ఎన్నికలకు ముక్కోణపు పోటీ

విశాలాంధ్ర-వీరులపాడు: దాచవరం సర్పంచ్ ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వీరులపాడు మండలంలో రాజకీయాల రసవత్తరంగా మారాయి. గ్రామ సర్పంచ్ ఎన్నికకు వైసిపి, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల మద్దతుతో పోటీకి అభ్యర్థులతో వెల్లంకి గ్రామ సచివాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఝాన్సీకి నామినేషన్ పత్రాలు అందజేశారు. దాచవరం సర్పంచ్ గా గద్దె రామ కోటేశ్వరరావు అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించగా ఆయన తండ్రి గద్దె వెంకటేశ్వర్లు ను వైసిపి బలపరచగా, టిడిపి బలపరిచిన అభ్యర్థి తోట రవికుమార్ అనుచరులతో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కామిశెట్టి వెంకటేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. దాచవరం పంచాయతీ పరిధిలో మహిళలు 363, పురుషులు 333 మొత్తం 696 మంది ఓటర్లు కలిగిన ఈ గ్రామం లో 8 వార్డుల్లో ఉప ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లు ఉపసంహరణ తేదీ ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుంది. ఉప ఎన్నికలు ఈనెల 19వ తారీఖున 7 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు దాచవరం మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించబడును.

చట్టం ప్రతి ఒక్కరికి సమానమే

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సమాజంలో చట్టం ప్రతి ఒక్కరికి సమానమే అన్న విషయం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించుకొవాలని ఏపీ పోలీస్ ఆఫీసర్ అసోసియేషన్ అమరావతి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎమ్.డి. మస్తాన్ ఖాన్ కోరారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టుల పనులను పరిశీలనలో సమయములో కొందరిపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారరన్నారు. అంతే కాకుండా కార్యకర్తలను హింసకు ప్రేరేపించేలా ఆయన చేసిన వ్యాఖ్యలు వలనే పుంగనూరు వద్ద పోలీసులపై భౌతిక దాడులు జరిగేందుకు కారణం అన్నారు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.నాగిని మాట్లాడుతూ చట్టం ముందు అం దరూ సమానమే అన్నారు. సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ వైసీపీ పై కోపం ఉంటే నేరుగా తేల్చుకోవాలి తప్పా పోలీసులపై దాడులు చేయడం సబబు కాదన్నారు.

నులి పురుగుల నివారణతోనే ఆరోగ్యం: ఎమ్మెల్యే మొండితోక

విశాలాంధ్ర-వీరులపాడు: అల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆల్బెండజోల్ మాత్రలను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, డాక్టర్ గౌతమ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, Hiralal Karamchand (Old name) residing in door no :14-14-21, Mallikarjuna street , hanumanpet, Vijayawada -520003 A.P. Hence forth be known /called as **Heeralal Karamchand (New name).** This may be noted by one & all that, for all my future correspondence/ transactions ,I shall be known /called as **Heeralal Karamchand (New name)**

CHANGE OF NAME
I, Poonam Heeralal Peswani (Old name) residing in door no :14-14-21, Mallikarjuna street , hanumanpet, Vijayawada -520003 A.P. Hence forth be known /called as **Poonam Heeralal (New name).** This may be noted by one & all that, for all my future correspondence/ transactions ,I shall be known /called as **Poonam Heeralal (New name)**

విక్స్ వాపోరబ్‌ను విశ్వసించిన లాస్య మంజునాథ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విక్స్ హృదయపూర్వక కొత్త క్యాంపెయిన్ తమ చిన్నపిల్లల కళ్లలో కనిపించే విధంగా తల్లి చేతుల అద్భుత ఉపశమనాన్ని వేడుక చేసుకుంటుంది. హృదయాన్ని కదిలించే కొత్త క్యాంపెయిన్ మ్యాజిక్ ఆఫ్ మామ్స్ హ్యాండ్స్ పేరిట ప్రజాదరణ పొందిన టీవీ వ్యాఖ్యాత, బిగ్ బాస్ తెలుగు సీజన్ 4 కంటెస్టెంట్ లాస్య మంజునాథ్‌తో కలిసి విక్స్ వేడుక ఆచరించుకుంటోంది. ఈ మ్యాజిక్ తరచుగా పిల్లలకు శీఘ్ర ఉపశమనం కలిగిస్తుంది.

శామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, జెడ్ ఫోల్డ్5లకు 28 గంటల్లో లక్ష ప్రీ బుకింగ్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ ఇటీవల ప్రకటించిన ఐదవ తరం ఫోల్డబుల్ పరికరాల కోసం రికార్డు స్థాయిలో ప్రీ బుకింగ్‌లను అందుకుంది. మొదటి 28 గంటల్లో, భారతదేశం నుంచి ఒక లక్ష కన్నా ఎక్కువ మంది వినియోగదారులు గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, జెడ్ ఫోల్డ్5లను ముందస్తుగా బుక్ చేసుకున్నారు. ఈ ప్రీ-బుకింగ్‌లు జూలై 27న ప్రారంభం కాగా, ఇవి ఈనెల 18 నుంచి విక్రయానికి అందుబాటులోకి రానున్నాయి.

టొయోటా నుంచి రూమియన్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టయోటా కిర్లోస్కర్ మోటర్ పూర్తి సరికొత్త టొయోటా రూమియాన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఆకర్షణీయమైన, ప్రీమియం కొత్త ఫ్యామిలీ కార్‌లో సాటిలేని స్థలం, అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో గొప్పగా చెప్పుకునే కొత్త కాంపాక్ట్ ఎంపీవీగా నిలుస్తుంది. ఇప్పటికే భారతీయ ఎమ్‌పివి విభాగంలో ముందంజలో ఉన్న ఈ సెవెన్-సీటర్ ఆవిష్కరణ మార్కెట్లో టయోటా ఉనికిని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. బి-ఎంపీవీ విభాగంలోకి టయోటా ప్రవేశాన్ని సూచిస్తూ సౌలభ్యం, సౌకర్యం, విశ్వసనీయత, మనశ్శాంతి కోరుకునే కుటుంబాల కోసం పూర్తి సరికొత్త టయోటా రూమియన్ ప్రతిష్టాత్మకమైన, అనుకూలమైన ఎంపికను అందజేస్తుంది. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్‌లో నియో డ్రైవ్ టెక్నాలజీ, ఈ-సీఎన్జీ టెక్నాలజీతో కూడిన శక్తివంతమైన కె సిరీస్ 1.5-లీటర్ పెట్రోల్ ఇంజన్ వుంది.

జీ తెలుగు నుంచి సరికొత్త సీరియల్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: జీ తెలుగు నుంచి సరికొత్త సీరియల్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.ఇండియన్ ఆర్మీ మేజర్ అమరేంద్ర వర్మ (రిచర్డ్ జోస్), అతని నలుగురు పిల్లల చుట్టూ సాగే కథ 'నిండు నూరెళ్ల సావాసంమన్నారు . జీ తెలుగు సూపర్‌హిట్ సీరియల్ పసుపు కుంకుమ' తో ప్రేక్షకులకు బాగా దగ్గరైన నటి పల్లవి గౌడ. చిన్న గ్యాప్ తరువాత ఈ సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులను మరోసారి పలకరించబోతుందన్నరు. పల్లవి మాట్లాడుతూ, ' జీ తెలుగులో 'నిండు నూరెళ్ల సావాసం' అనే కొత్త సీరియల్ ద్వారా మరోసారి మీ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. . ఈ కథ చాలా ఆసక్తికరంగా ఉంటుందనీ, అంతేకాదు, ఇందులో నా పాత్ర ఇంతకముందు నేను పోషించిన పాత్రలకు పూర్తి భిన్నంగా ఉంటుందన్నారు.

రిలయన్స్ జువెల్స్ ఆభార్ కలెక్షన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ : ఆభరణాల పరిశ్రమలో విశ్వాసం, శ్రేష్ఠతలకు పర్యాయపదంగా నిలిచిన పేరు రిలయన్స్ జువెల్స్ తన 16వ వార్షికోత్సవానికి గుర్తుగా ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఆభార్ కలెక్షన్ 2023ని ప్రారంభించింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ కలెక్షన్ రిలయన్స్ జువెల్స్ విజయానికి, తన పోషకుల మనసులలో గూడుకట్టుకున్నందుకు ఒక కృతజ్ఞతగా అందిస్తుంది. అద్భుతమైన డిజైన్లు, తిరుగులేని హస్తకళతో ఆభరణాల పరిశ్రమలో ఒక బ్రాండ్‌గా రిలయన్స్ జువెల్స్ గుర్తింపును ఏర్పరచుకుంది. బంగారు, వజ్రాల చెవిదిద్దుల ప్రత్యేక డిజైన్లు వినియోగదారులతో రిలయన్స్ జువెల్స్‌కు ఉన్న 16 సంవత్సరాల సుదీర్ఘ సంబంధాన్ని వ్యక్తపరుస్తాయి. ముఖ్యంగా ఈ కలెక్షన్, అన్ని వయసుల మహిళలకు పరిపూర్ణ అలంకారానికి పనికివచ్చే విధంగా సునిశితంగా తయారు చేయబడిన బంగారం, వజ్రాలలో చెవిదిద్దుల డిజైన్లలో స్టడ్స్, సూయి ధాగ, జే-హూప్స్, డాంగ్లర్స్, ఫ్రంట్ అండ్ బ్యాక్ వంటి వైవిధ్యభరితమైన శ్రేణిని అందిస్తుందని రిలయన్స్ జువెల్స్ సీఈఓ సునీల్ నాయక్ తెలిపారు.

సిగ్నల్-భద్రత అంశాలను ఖచ్చితంగా పాటించాలి- డిఆర్‌ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైళ్ళ వేగ పరిమితులు, సిగ్నల్ అంశాలు ఇతర సేఫ్టీ ప్రోటోకాల్‌ను ఖచ్చితంగా పాటించాలని డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఆనందరావు పాటిల్‌స్పష్టం చేశారు. గురువారం గూడూరు-మనుబోలు సెక్షన్‌ను ఆయన తనిఖీలు నిర్వహించారు.నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల జరుగుతుండటంతో భద్రతను సమీక్షించారు.పాయింట్లు, క్రాసింగ్‌లు, వంపులు,గూమ్టీలను (తాత్కాలిక చిన్న గుడిసెలు) పరిశీలించారు.గూడూరులోని రూట్ రిలే ఇంటర్‌లాకింగ్ (ఆర్ఆర్ఐ) క్యాబిన్‌ను తనిఖీ చేసి భద్రతా చర్యలను సమీక్షించి అవసరమైన భద్రతా పరికరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఎన్ఐ పనుల కోసం విధించిన వేగ పరిమితులు, సిగ్నల్, సేఫ్టీ ప్రోటోకాల్‌ను ఖచ్చితంగా పాటించాలన్నారు.గూడూరు- మనుబోలు మూడో లైన్ పనుల్లో భాగంగా కొత్తగా నిర్మించిన 2.2 కి.మీ రైల్ ఓవర్ రైల్ (ఆర్ఓఆర్)పై డీఆర్‌ఎం, బ్రాంచ్ అధికారులు ట్రాలీ తనిఖీలు నిర్వహించారు.ట్రాలీ ద్వారా ఆర్ఓఆర్ తనిఖీ సమయంలో ట్రాక్ పారామితుల గ్రేడియంట్‌ను తనిఖీ చేశారు.ఆర్ఓఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మనుబోలు వద్ద ఎల్‌సీ గేట్ నెం 102ను డీఆర్‌ఎం పరిశీలించారు.ఎల్ క్యాబిన్,అన్ని అవసరమైన భద్రతా గేర్ల లభ్యత, హెచ్చరిక బోర్డుల లభ్యత,ఇతర అవసరమైన మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. గూడూరు నుండి విజయవాడ వరకు సెక్షన్‌లో ఉన్న సిగ్నల్,ఓహెచ్ఈ వైర్లు,వంతెనలను వెనుక విండో ద్వారా తనిఖీ నిర్వహించారు.డిఆర్‌ఎం వెంట సీనియర్ డిఓఎమ్ డి.నరేంద్ర వర్మ,సీనియర్ డిఈఎన్ పివి. రమణరావు,సీనియర్ డిఈఈ-టిఆర్‌డి కె.శ్రీనివాసరావు, జె.శ్రీనాథ్, సతీష్ శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మజిలీబాబా గంధోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ రాయనపాడు వర్కషాప్ రోడ్డు నల్లకుంట సెంటర్‌లోని హజ్రత్ సయ్యద్ మజిలీ బాబా రహ్మతుల్లా అలైహి అవులియా కరం గంధోత్సవ కార్యక్రమాన్ని గురువారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. దర్గా ముత్తవల్లి ఖాజా అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫకీర్ల మేళాతాలతో అంగరంగా వైభవంగా గంధోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో సూఫి మత గురువులు అల్తాఫ్ రజా, ఖాజీ నవాజ్, స్థానిక మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బాలల పరిరక్షణపై అవగాహన కలిగి వుండాలని విజయవాడ 64వ డివిజన్ కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ అన్నారు. గురువారం రాజీవ్ నగర్ కండ్రిక బి వి సుబ్బారెడ్డి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లి తండ్రుల సమావేశంలో భాగంగా నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో "బాలల పరిరక్షణ" పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల పరిరక్షణ రక్షణ, తల్లితండ్రుల భాధ్యతని పిల్లలను ప్రతిక్షణం పర్యవేక్షించాలని, బాలల అభివృద్ధికి తల్లితండ్రులు ప్రముఖ పాత్ర వహించాలని, ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీ.వీ.సుబ్బారెడ్డి, కేవీ దుర్గారావు, నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్‌బాబు, జోనల్ కోఆర్డినేటర్ నజ్మా, మహిళా సంరక్షణ కార్యదర్శి దర్శి కృష్ణకుమారి, జాస్పర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చీమలపాడులో 'నా భూమి నా దేశం'

విశాలాంధ్ర-ఎ.కొండూరు : ఆజాదిక అమృత్ మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని చీమలపాడు మొహమ్మద్ సాహెబ్ కుంట వద్ద నా భూమి నా దేశం నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమంలో దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధులను, యుద్ధ వీరులను స్మరించుకుంటూ శిలాఫలకం వద్ద వారికి ఘనమైన నివాళులర్పిస్తూ భారతదేశ అభివృద్ధికి నా వంతు పాత్ర పోషిస్తానని సర్పంచ్ మోర్ల లక్ష్మిసాంబశివరావు, జడ్పిటిసి భూక్యాగనియా, ఎంపీటీసీ కోలా నాగమణి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మిసాంబశివరావు, జడ్పిటిసి గనియా, మాట్లాడుతూ నా భూమి నా దేశం కార్యక్రమం ద్వారా దేశం కోసం ప్రాణదానం చేసిన అమరవీరులను స్మరించుకోవటంతో పాటు స్వాతంత్ర సమరయోధుల జవాన్లను సత్కరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. . వసుధకు వందనం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి భూమిని కాపాడుకుందా మన్నారు. అనంతరం వివిధ రకాల మొక్కలనునాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పార్టీగా 'ఇండియ కూటమి'

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్రంలోని బి.జె.పి దానికి అనుకూలంగా వ్యవహరిస్తూన్న అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి,జనసేన పార్టీలకు ప్రత్యమ్నయంగా ప్రజా రాజకీయ కూటమిని ఏర్పాటు చేసినట్లు ఐక్య సంఘటన సబ్ కమిటీ నాయకులు,ఎమ్‌సిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కూటమి ఛైర్మన్ కాటం నాగబూషణం తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా రాజకీయ కూటమి జెండా ఎరుపు (లాల్), నీలం (నీల్),మైనార్టీ వర్గాల, గిరిజనులు రైతులు రంగు ఆకుపచ్చ ఈ మూడు రంగుల జెండాగా నిర్ణయిస్తూ సమావేశం తీర్మానించామన్నారు. అనంతరం మన్వయ కమిటీని ఎన్నుకున్నారు. ఛైర్మన్‌గా కాటం నాగభూషణం, కన్వీనర్‌గా కె.ఎమ్.ఎ.సూభాన్, కో-కన్వీనర్లుగా మన్నవ హరిప్రసాద్,మరీదు ప్రసాద్‌బాబు, మేళం భాగ్యారావు, ఆకురాతి మురళీకృష్ణ,జి.ఎస్.ఫణిరాజ్,బూరగ రత్నం, ప్రత్యుష సుబ్బారావు,నమ్మి అప్పారావు ఉన్నారు.

100 పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించిన నాబార్డ్ ప్రతినిధులు,

విశాలాంధ్ర-నందిగామ: త్వరలోనే వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు.ఆసుపత్రికి ఎంపిక చేసిన స్థలంపై నాబార్డ్ ప్రతినిధులు, వైద్యాధికారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన అన్నారు. నందిగామ పట్టణంలోని డీ.వీ.ఆర్.కాలనీ సమీపంలో ఏర్పాటు చేయనున్న వంద పడకల ఆసుపత్రి స్థలాన్ని నాబార్డ్ ప్రతినిధులు, జిల్లా వైద్యాధికారులతో కలిసి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం మిలింద చోలస్కర్, మరియు జిల్లా ఆరోగ్యశాఖ ఈఈ లింగయ్య నాయుడు పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళలకు పెద్దపీట వేసినది తెలుగుదేశం ప్రభుత్వం

విశాలాంధ్ర-కంచికచర్ల: టిడిపి ప్రభుత్వంతో సాధ్యపడుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటిబాబు పేర్కొన్నారు. మండలపరిధిలోని కీసరగ్రామంలో మహాశక్తి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా కోగంటి తెలుగుదేశం శ్రేణులతో కలసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్ గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా కోగంటి ప్రజలను ఉద్దేశించి మాట్లాడు తూ టిడిపి జాతీయ నాయకులు రాష్ట్ర మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోనందు మహిళలకు పెద్దపీట వేశారని కోగంటిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గం మహిళకార్యదర్శి పేరకలపాడు సర్పంచ్ మన్నేసాత్విక, గుర్రం రామకృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల వెంకటరావు, నన్నపనేని వెంకటేశ్వరరావు, నల్లనాగులఅరుణ, కుక్కలశ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేని ప్రశ్నించిన స్థానికులు

విశాలాంధ్ర-వీరులపాడు:మండలం జుజ్జూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు కొనసాగుతుంది. నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ ప్రజలకు అందిన సంక్షేమ పథకాల ఫలాలను పొందిన లబ్ధిదారులకు తెలియజేస్తున్నారు. అదేవిధంగా మూడవ వార్డులోకి ఎమ్మెల్యే వెళ్ళగా అక్కడ కొన్ని కుటుంబాలు తమకు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, వర్షం పడ్డప్పుడు తమ అకచాట్లు వర్ణనాతీతమని, స్థానిక నేతలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మా గోడు పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే ని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి ఎంత లబ్ధి చేకూరిందో తెలియపరుస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ ప్రతి గడపకు వస్తుంటే మీరు ఈ విధంగా ప్రవర్తించడం సరికాదని ఒకంత అసహనం ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తీరుతో అక్కడి కుటుంబీకుల ఆశ్చర్యపోయారు. సత్వరమే అక్కడ ఉన్న సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే తెలిపారు.